

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 27-1-2026 పేజీలు : 17




# అభివృద్ధి - సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం..



వైద్య-విద్య రంగాల్లో పురోగతి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 26( ప్రజాజ్యోతి)ః

అభివృద్ధి -- సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు గౌరవవందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్నిఆల్పించారు. అనంతరం అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్లు,

మిగతా 10లో...

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి
# లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
-24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ
-సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ
-26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా
-111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
-విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
-గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -26ః
ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే

మిగతా 13లో...

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా
# గణతంత్ర వేడుకలు

-జాతీయ జెండా ఆవిష్కరించిన సీపీ అంబర్ కిషోర్ ఝా-చట్టబద్ధంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- పోలీస్ అధికారులకు సూచన

3 లో..



# రాజ్యాంగ రక్షణతోనే నిజమైన గణతంత్రం

**- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల, నగేష్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య**

**ఎన్టిపిసి, (ప్రజాజ్యోతి), జనవరి 26:** భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే పునాదులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు మార్వల్ దుర్గం ప్రమీల, నగేష్,బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ సమతా గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా, రాజ్యాంగ స్ఫూహను మేల్కొలిపే దినంగా మారాలని ఆకాంక్షించారు. శతాబ్దాలుగా అణచివేతకు గురైన వర్గాలకు సమాన పౌరసత్వ హక్కులు కల్పించడమే భారత గణతంత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గణతంత్రాన్ని కేవలం రాజకీయ వ్యవస్థగా కాకుండా సామాజిక మార్పుకు సాధనంగా భావించారని గుర్తు చేశారు. సమాజంలో అసమానతలు తొలగినప్పుడే నిజమైన గణతంత్రం సాధ్యమవుతుందని అంబేద్కర్ విశ్వసించారని తెలిపారు. భగవాన్ బుద్ధుడు బోధించిన కరుణ, మైత్రి, తర్కం వంటి విలువలే భారత రాజ్యాంగానికి నైతిక బలాన్ని ఇస్తాయని అన్నారు. మూఢనమ్మకాలు, కుల బానిసత్వం నుంచి సమాజాన్ని విముక్తి చేసేందుకు అంబేద్కర్ ప్రబోధించిన నవయాన బౌద్ధం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గణతంత్ర ఫలాలు



సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను రక్షిస్తూ, బుద్ధుని ధమ్మ మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లేపల్లి తులసి, 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఎన్టిపిసి మహిళా అధ్యక్షురాలు నాస సునిత, యూత్ నాయకులు జూలా అవినాష్, చిలుక రాజయ్య, జింక రాజయ్య, మంథని శ్రీకాంత్, నాగభూషణం, వెంకటస్వామి, సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, దార మొండయ్య, బెక్కం నిఖిల్ సాయి, హరక్షిత, తాళ్లపెల్లి రవళి, అంగన్వాడి టీచర్లు, యూపీఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభా విద్యార్థికి ఘన సన్మానం

**సుల్తానాబాద్ జనవరి 26 (ప్రజా జ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ బ్రహ్మశ్రీ చిలుమోజు చంద్రమౌళి చార్యుల స్మారక ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 542 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థి కుమార్ ముసికె సాయి కృష్ణ (తండ్రి: లక్ష్మణ్)ను ప్రతిభా పురస్కార ప్రశంసాపత్రంతో పాటు రూ.5,016 నగదు పారితోషికంతో సత్కరించారు. ఈ పురస్కారాన్ని స్వర్గీయ బ్రహ్మశ్రీ చిలుమోజు చంద్రమౌళి చార్యుల కుమారుడు, డీఈ ఎలక్ట్రిసిటీ విభాగం పెద్దపల్లి ఉద్యోగి చిలుమోజు రాజ బ్రహ్మచారి గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ వీరాచారి పాల్గొని, విద్యార్థి భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా పరీక్ష ప్యాడ్లు అందజేస్తామని తెలిపారు. వేడుకలలో భాగంగా ప్రధానోపాధ్యాయులు దూడం సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం



సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు, స్వీట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్, వార్డు సభ్యులు రేచ వేణి శ్రీనివాస్ మండల సదానందం, గాజుల శ్రీకాంత్, గుడుగుల స్వరూప సదానందం, గర్వంద రజిత సతీష్, బాలసాని సుజాత రమేష్, కల్లేపెల్లి దేవేందర్, అన్నమనేని హరీష్ రావు, బాలసాని సుజాత రమేష్ గౌడ్ ఉపాధ్యాయులు శ్రీధర్, దేవేందర్, శ్రీనివాస్, ఎం.డి. నయీమ్, విజయలక్ష్మి, సుధారాణి పాటు గ్రామ ప్రముఖులు, పెద్దలు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు .

# తెలంగాణ,వర్కింగ్,జర్నలిస్ట్,ఫెడరేషన్,ఆధ్వర్యంలో,జెండాఆవిష్కరణ

**వేములవాడ, జనవరి, 26:(ప్రజాజ్యోతి).** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ ఆధ్వ ర్యంలో 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్య క్షులు తొగరి కరుణాకర్ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అవతరణ సందర్భంగా యావత్ భారత ప్రజలు గణతంత్ర వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొప్ప బిక్షపతి, గొల్ల పల్లి వేణు, అవదూత శ్రీధర్, బిక్షపతి, వెంకటస్వామి, సంజీవ్,



షబ్బీర్, రఫీక్, కొప్పుల ప్రసాద్, చిర్రం ప్రసాద్, చింతల శ్రీనివాస్, కొమురవెల్లి మునిష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకే సిగ్నల్ వ్యవస్థలు

**సుల్తానాబాద్?లో నూతన ట్రాఫిక్ సిగ్నల్ ప్రారంభం**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**



**సుల్తానాబాద్ జనవరి 26 (ప్రజాజ్యోతి):** పట్టణాల్లో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించి, రహదారి ప్రమాదాలను నివారించేందుకే ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. సుల్తానాబాద్ పూసాల రోడ్డు చౌరస్తాలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి , ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ , పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిత్యం అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో వాహనాల సంఖ్య పెరుగుతున్నందున ట్రాఫిక్ నియంత్రణ అనివార్యమైందని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించే దిశగా ఇప్పటికే పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రహదారిపై త్వరలోనే అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభిస్తామని వెల్లడించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రూ. 50 లక్షలతో నిర్మాణంలో ఉన్న ఐలాండ్ వద్ద కూడా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు విస్తరించడం, రాకపోకలు పెరగడం వల్ల ఏర్పడే రద్దీని నియంత్రించేందుకు ఆధునిక ట్రాఫిక్ వ్యవస్థ అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు సీఐ సుబ్బారెడ్డి , మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ సుబ్బారెడ్డి, ఎస్?ఐ చంద్రకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల కోసం ఇంద్రాపార్క్ వద్ద దీక్ష

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 26 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా మంగళవారం హైదరాబాద్ ఇంద్రాపార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష నిర్వహించనున్నారు. ఈ దీక్షలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొననున్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 1--7--2023 నుంచి పీఆర్?సీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ దీక్షకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస) పెద్దపల్లి జిల్లా శాఖ పూర్తి మద్దతు ప్రకటించింది. జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండవేని జగన్ రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర వేడుకలు



కరీంనగర్ టౌన్, జనవరి 26 (ప్రజాజ్యోతి):శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని హుస్నాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ గణతంత్ర వేడుకలలో పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చామని, త్వరలోనే ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే శాశ్వత బోధన,బోధనేతర ఖాళీలను నింపడానికి ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ప్రయత్నం చేస్తున్నారని, కళాశాలకు మంజూరైన 32 ఎకరాల భూమిలో నూతన భవన నిర్మాణం తొందరలోనే పూర్తిఅవుతుందని, మౌలికంగా, సాంకేతికపరంగా అన్ని హంగులను అమర్చి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలైన,గుణాత్మక విద్యను అందించడానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉన్నదని తెలియజేస్తూ ఉద్యోగులకు విద్యార్థినీ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

## కోట విద్యాసంస్థల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ విలువలే విద్యార్థుల విజయానికి పునాది**

**కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి**

కరీంనగర్ టౌన్ జనవరి 26 (ప్రజా జ్యోతి):కరీంనగర్లోని కోట పబ్లిక్ స్కూల్, కోట ఇనిస్టిట్యూట్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు జాతీయ గీతం ఆలపించగా, ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మారోమ్రోగింది. **విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపొందించాలి:** ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తుపై బాధ్యతను గుర్తు చేసే రోజు అని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందితేనే దేశం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. **విద్యతోనే సమాజ మార్పు:** విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ రూపురేఖలను మార్చే శక్తిగా మారాలని డాక్టర్ డి.అంజిరెడ్డి చెప్పారు. కోట విద్యాసంస్థలు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, దేశ సేవ పట్ల నిబద్ధతను పెంపొందించేలా విద్యను అందిస్తున్నాయని తెలిపారు. రాబోయే తరాలు భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. **సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న వేడుకలు:** ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు ప్రేక్షకులను అలరించాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. **అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం:** ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో కోట విద్యాసంస్థల ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది




## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**-జాతీయ జెండా ఆవిష్కరించిన సీపీ అంబర్ కిషోర్ ఝూ-చట్టబద్ధంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలి**

**- పోలీస్ అధికారులకు సూచన**







**ఎన్టిపిసి, (ప్రజాజ్యోతి) , జనవరి 26:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ... పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక హక్కులు లభించాయని గుర్తు చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. మన రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడి హృదయంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే ఈ స్వేచ్ఛ అని పేర్కొంటూ, వారి సేవలను ఎప్పటికీ స్మరించుకోవాలని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి సీపీ స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, వివిధ విభాగాల సిబ్బంది, సీపీఓ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయం అభివృద్ధికి నాంది**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్ జనవరి 26( ప్రజా జ్యోతి ):** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. నేడు మన భారతదేశ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని గుర్తు చేశారు, ప్రజాస్వామ్య ఆశయాలను ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని తెలుపుతూ కులమత బేధాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్పనైనదని తెలుపుతూ, పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, శాసన, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలను సక్రమంగా నడిపించేదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని దేశ ప్రగతికి చేయూతనివ్వాలని సూచించారు. వేడుకల సందర్భంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆ పథకాలను ప్రజలకు తెలియపరచడమే కాకుండా విజయవంతంగా అమలైనందుకు సహకారం అందించాలని గుర్తు చేశారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంశ పత్రాలు

**వేములవాడ రూరల్ పోలీస్ ల పని తీరు భేష్**



**వేములవాడ, జనవరి, 26: (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ పనితీరు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే,మరియుజిల్లాకలెక్టర్‌గరిమాఅగర్వాల్‌ప్రశంషాపత్రాలుఅందించారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్,ఎస్.ఐ.వెంకట్రాజం,కానిస్టేబుల్ లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్‌ల ఉత్తమ పని తీరుకు ప్రశంషాపత్రాలుఅందుకున్నారు.

# చేనేత సంఘం కాంపౌండ్ వాల్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరు

## ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటానికి పాలాభిషేకం

**సుల్తానాబాద్ జనవరి 26 (ప్రజా జ్యోతి):**
పద్మశాలి కులస్తుల సంక్షేమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నిరంతరం అండగా నిలుస్తున్నారని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీనగర్?లో గల శ్రీనివాస చేనేత సహకార సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా గాంధీనగర్ పద్మశాలి కులబంధువులు ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేరుగు యాదగిరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా పాలకులు పద్మశాలి కులస్తుల ఓట్ల కోసం మాత్రమే వినియోగించుకుని, వారి సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే విజయరమణారావు పద్మశాలీల సమస్యలను గుర్తించి, చేనేత రంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎమ్మెల్యేను కోరగానే, చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. చేనేత సంఘానికి సంబంధించిన పాత బకాయిలను పూర్తిగా మాఫీ చేయించి, సంఘాన్ని పునరుద్ధరించి గాంధీనగర్?లోని పద్మశాలి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. పద్మశాలి



కులస్తులు ఎమ్మెల్యే విజయరమణారావుకు రుణపడి ఉంటామని, ఆయన నాయకత్వంలో చేనేత రంగం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దాసరి శంకరయ్య, చిలగాని లక్ష్మణ్, సామల రాజేంద్రప్రసాద్, గాదాసు రవి, ఆడెపు శ్రీనివాస్, దూడం శంకరయ్య, గోలి శ్రీనివాస్, కామని మొండయ్య, బొద్దుల చక్రపాణి, తుమ్మ రాజేశం, ఎనగంటి రమేష్, బొల్లి చంద్రమౌళి, కామని అజయ్, కామని విజయ్, శ్రీకాంత్, కోమాకుల రమేష్, కురుమ ధీరజ్, దాసరి శాంతమ్మ, బండి శారద, భారతి, పద్మతో పాటు గాంధీనగర్ పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,జనవరి 26 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని తెలిపారు. ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిన రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు కలిగి ఉండటం ద్వారా మాత్రమే సమాజంలో మంచి పౌరులుగా నిలుస్తారని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ అమలుతో దేశం ఒక బలమైన



ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. విద్యార్థులు రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలను తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, దేశ సేవపై ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా, గర్వంగా జరుపుకున్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26( ప్రజాజ్యోతి):**
కరీంనగర్?లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య ఆశయాలను ప్రతిబింబించే రాజ్యాంగం కుల, మత బేధాలు లేకుండా సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందన్నారు. పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించి దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు,



కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల చైర్మన్ రాజకుమారి సతీష్‌కు ఘన సన్మానం

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా అభినందించిన గ్రామ యువకులు



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 26, (ప్రజా జ్యోతి):**
కొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గత రెండు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న పాఠశాల చైర్మన్ సబ్బు రాజకుమారి సతీష్‌ను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థి నాయకుడు క్రాంతి తన మిత్ర బృందంతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిమను అందజేశారు. అనంతరం క్రాంతి మాట్లాడుతూ... పాఠశాలలో అస్తవ్యస్తంగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలు, తరగతి గదుల్లో ఫర్నిచర్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనుల కోసం చైర్మన్ సతీష్ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు కలవేని కనకయ్య స్మారకార్థంగా వారి కుమారుడు కలవేన అశోక్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు చాట్ల శ్రీజ, సబ్బు రామ్ చరణ్లకు నగదు బహుమతులను విద్యార్థి నాయకుడు క్రాంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భావితరాలు రాజ్యాంగ స్ఫూర్తిని ఆలవర్చుకోవాలి

## గుజ్జుల రామకృష్ణ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 26 (ప్రజా జ్యోతి):**
భావితరాలు రాజ్యాంగ స్ఫూర్తిని ఆలవర్చుకుని సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి హనుమాన్ నగర్?లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత దేశ స్వాతంత్ర్యానికి పరిపూర్ణత లభించిన రోజే గణతంత్ర దినోత్సవమని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని, దాని ద్వారా ప్రజలకు ప్రాథమిక హక్కులు లభించాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టితో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని, సామరస్యంతో జీవించేందుకు రాజ్యాంగమే పునాదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, సైనిక, ఆర్థిక, విదేశీ వ్యవహారాల్లో భారత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందంతో పాటు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# 25 వ డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 26( ప్రజాజ్యోతి):** కరీంనగర్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని 25 వ డివిజన్ సుభాష్ నగర్,బుట్టి రాజారం కాలనీలో జాతీయ జెండాను కటకం లోకేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల నిఖిల్, రమాదేవి, బొగ్గుల మల్లేశం ,కొత్తూరు సందీప్, దండు అంజయ్య దావు రమేష్, ప్యాటా నరేందర్, బొగ్గుల రాజు ,అలుగు కార్తిక్, గడ్డం సందీప్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని జీవన విధానంగా పాటించాలి

**హెచ్ఎం, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి**

**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత



పాఠశాల, చొప్పదండిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. వందేమాతర గేయం 150 వసంతాన్ని పురస్కరించుకొనిగీతాలాపనచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడి జీవన విధానంగా పాటించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన అణగారిన వర్గాల అభ్యున్నతకై అనేక ప్రాధాన్యతలను రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ చెడు వ్యక్తుల చేతుల్లో ఉంటే నిష్ప్రయోజనకరమనీ, అందుకోసం విద్యార్థులు రాజ్యాంగాన్ని ఔపోసాన పట్టి ప్రజాస్వామ్యాన్ని మంచి పాలకుల చేతిలో పెట్టి మహనీయుల ఆశయాలకు జీవం పోయాలన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ జనవరి 26 నూటనలబై కోట్ల భారతీయుల విశ్వాసానికి,స్వేచ్ఛకు, సమానత్వానికి, సౌభ్రాతృత్వానికి న్యాయానికి ప్రతీక అన్నారు.పేదవాడి ఆలోచనలకు ప్రాధాన్యత కల్పిస్తూ,చిన్నారుల కలలకు రక్షణ కల్పిస్తూ, స్త్రీలకు గౌరవాన్ని అందిస్తూ, కరణగారిన వర్గాలకు గుర్తింపునిస్తూ,ప్రతి భారతీయుడికి సమాన విలువను రాజ్యాంగం ఆపాదిస్తుందన్నారు.పిడి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత జ్ఞానం సమూపార్జించి సమాజంలోని రుగ్మతలను నిర్మూలించి భారత్ ను విశ్వ గురువుగా నిలపాలన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**ఎల్లారెడ్డిపేట జనవరి 26 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల



కేంద్రంలో వాడవాడల గణతంత్ర 77వ దినోత్సవాన్ని జరుపుకున్నారు మండల తాసిల్దార్ ఆఫీస్ లో ఎమ్మార్వో, మండల అభివృద్ధి అధికారి సత్తయ్య , ఎంఈఓ కృష్ణ హరి ,పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వివిధ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలుకాడారి రాములు

**వేములవాడ,జనవరి 26 :(ప్రజాజ్యోతి).** వేములవాడ లోని, గుమ్మి. పుల్లయ్య భవన్ లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు జాతీయ పాతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 77 సంవత్సరాలు గడిచినా రాజ్యాంగం కల్పించిన హక్కులు అట్టడుగు వర్గాలకు అందడం లో ప్రభుత్వాలు విఫలమౌ తున్నాయని, కార్మిక చట్టాలు సైతం బీజేపీ ప్రభుత్వం కాలరాస్తు, కార్మికులను మోసం చేస్తూ, కార్పొరేట్ లకు అనుకూలంగా చట్టాలు మార్చారని, సమాన హక్కు, సమాన వేతనం, రాజ్యాంగం లో తప్ప, అమలులో లేవని, కార్మికులను, ఉద్యోగులను దోపిడీ చేసే విదంగా కాంట్రాక్టు అని, ఔట్ సోర్సింగ్ అని దోపిడీ పేర్లతో ప్రభుత్వాలు సైతం ప్రజలను ఆగం చేస్తున్నారని, విద్య –ఉపాది –వైద్యం అందరికి అందేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. దాని కోసం కమ్యూనిస్టులుగా ప్రజలకు అండగా సిపిఐ ఉంటుందని



తెలుపుతూ, జిల్లా ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్లా దేవరాజు, కె. వి. అనసూర్య, గాజుల పోశెట్టి, కోరేపు క్రాంతి, కోరేపు శ్రీను, పోచమల్లు, దుర్గయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26( ప్రజాజ్యోతి):** కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. జనవరి 26 దేశ



ప్రజలందరికీ గర్వకారణమైన పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మీసా రమాదేవి కోడూరు రవీందర్ గౌడ్ ఆకుల నరసన్న కాంగ్రెస్ నాయకులు నందెల్లి ప్రకాష్ అనంతుల రమేష్, వేల్పుల వెంకటేష్, పోరండ్ల రమేష్, వజీరు, లక్ష్మణ్ రాజు, గండి శ్యామ్, గండి గణేష్ కర్రె రాజు, వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, పెద్ది శ్రీనివాస్, రాచర్ల పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తాం

**సర్వే ఆధారంగానే టికెట్ల కేటాయింపు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**వెలిచాల సమక్షంలో 100 మంది కాంగ్రెస్లో చేరిక**



**కరీంనగర్ టౌన్, జనవరి 26( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తప్పకుండా తగిన ప్రాధాన్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో 4 వ డివిజన్ గోపాల్ పూర్ దుర్షేడు నుంచి వందమంది వివిధ పార్టీల నుంచి వెలిచాల రాజేందర్రావు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ ప్రజల్లో మంచి ఆదరణ పలుకుబడి తో పాటు సర్వే ఆధారంగా కార్పోరేటర్ టికెట్లు అధిష్టానం కేటాయిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి రాబోయే రోజుల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. గోపాల్ పూర్ దుర్షేడు నుంచి బెజ్జంకి శ్రీనివాస్ సాయిని శ్రీనివాస్ బెజ్జంకి సంపత్ సాయిని రాజిరెడ్డి సంధినేని కుమారు బెజ్జంకి సత్తయ్య గాజుల ఎల్లమ్మ తోపాటు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గసికంటి కుమార్ అనంతుల రమేష్ వెలిచాల రాజేందర్రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్ గండి గణేష్ బోనాల అశోక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-అర్హత ఉన్న చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
-24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ
-సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ
-26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా
-111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
-విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
-గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -26:**
ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పోందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలీవరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సీడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సీడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని , ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురొగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు.  ృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సీడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్ఫూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరొగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు .అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు




**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలను సోమవారం రోజున. ప్రభుత్వ కార్యాలయాలు .ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో. గ్రామపంచాయతీలో సర్పంచులు జెండాను సోమవారం రోజున ఎగరవేశారు .మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు . ఎండవేసి పాత్రికేయులకు డైరీలు పెన్నులు అందజేసి సన్మానించారు .ఆసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్ .మండల విద్యాధికారి కార్యాలయంలో సిరిమల్లె మహేష్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. పశువుల ఆసుపత్రిలో డాక్టర్ సురేష్ పోలీస్ స్టేషన్లో .ఎస్సై సులువు వెంకటేష్. గ్రామపంచాయతీలో సర్పంచులు జెండాను ఎగరవేసి మిఠాయిలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన్నవేని సదయ్య .మాజీ ప్రజాప్రతినిధులు .ఉద్యోగులు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకోటి పుస్తకాలు అందజేత

**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని భక్తాంజనేయ దేవాలయంలో రామకోటి పుస్తకాలను హనుమాన్ భజన మండలి సభ్యుడు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య కరీంనగర్ నీలకంఠ భజన మండలి అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గర్రెపల్లి ఆంజనేయులు లకు సోమవారం అందజేశారు. హనుమాన్ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో చీకట్లలచ్చయ్య మాట్లాడుతూ కరీంనగర్ చెందిన నీలకంఠ భజన మండలి సభ్యుల సహకారంతో 531 రామకోటి పుస్తకాలను చొప్పదండికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. చొప్పదండిలో 531 రామకోటి పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశామని, అందరి సహకారంతో పూర్తిచేసి ఇచ్చిన 240 రామకోటి పుస్తకాలను నీలకంఠ భజనిమండలి బృందానికి అప్ప చెప్పామని అన్నారు. నీలకంఠ భజన మండలి సభ్యులు ఈ రామకోటి పుస్తకాలను నల్లగొండ జిల్లా రామగిరి రామాలయంలో సమర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు జనగాం సత్యనారాయణ, రాఘవులు ,భక్తులు సూరవైకుంఠం -రాజమణి, బిల్లా ఎల్లయ్య- భాగ్య ,నలమాసు ఆనందం- వరలక్ష్మి, తొడుపునూరు రామన్న మునిందర్ -రమాదేవి, కొమురవెల్లి శంకరయ్య- నిర్మల, సిరిపురం శ్రీనివాస్- స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత గ్రామంగా మొట్లపల్లి

### సర్పంచ్ తుల మనోహర్రావు



కాల్వ శ్రీరాంపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మొట్లపల్లి. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తుల మనోహర్రావు అన్నారు. 77వ గణతంత్ర వేడుకలు సందర్భంగా సర్పంచ్ తల్లి దండ్రులు కీర్తిశేషులు. శకుంతల రామ్ కిషన్ రావు ల జ్ఞాపకార్థం తమ్ముడు మధుకర్ రావు .సహకారంతో మినీ స్టీల్ బ్యాంక్ సోమవారం రోజున ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి తీర్మానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మహేందర్ రెడ్డి. ఉప సర్పంచ్ సుమలత వార్డు సభ్యులు .తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నెరవేరిచ్చిన ప్రసన్న హరికృష్ణ

వేములవాడ, జనవరి, 26:(ప్రజాజ్యోతి). వేములవాడ నియోజకవర్గం, గుండనపల్లి, గ్రామం లో, ఏం. ఎల్. సి,ఎన్నికలు,సమయంలో ఇచ్చిన మాట ప్రకారం,ప్రసన్న హరికృష్ణ సోమవారం రోజున, సందర్భంగా తన స్వగృహం లోని వీరిా గుండన్న పల్లి పాఠశాల 40 మంది విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు, పాఠశాలలో నేడు జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు క్రీడా పరికరాలు(క్యారం,చెస్ ప్యాడ్స్, బాట్స్,బాల్స్,రింగ్స్ మరియు స్కిప్పింగ్ ట్రేడ్స్), టై,బెల్ట్ మరియు బ్యాడ్జ్,లు డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అందజేశారు.ఇట్టి కార్యక్రమం లో, మాజీ మండలఅధ్యక్షులు, మేడదుల. మల్లేశం, రాధ. అంజయ్య, నంది. మహేష్,గ్రామపెద్దలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి 33వ డివిజన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి) జనవరి 26: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి పట్టణ పరిధిలోని 33వ డివిజన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ యువ నాయకులు మెరుగు అభిషేక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆసిఫ్ పాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం దేశ గౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి): 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

### - మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత-- వెంకటేశ్వర్ రావు

రామడుగు,జనవరి 26 (ప్రజా జ్యోతి) : అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత-- వెంకటేశ్వర్ రావు అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో 77వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అబ్బాయి, అమ్మాయిని ఒకేలా చూడాలని, అమ్మాయిలపై వివక్ష చూపవద్దన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్,కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం,సర్పంచ్ వీర్ల నర్సింగరావు,మాజీ సర్పంచులు వీర్ల రవీందర్ రావు, కాడె శంకర్,మాజీ ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి,ఉపసర్పంచ్ ఎల్లమ్మల వసంత,రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవ్ రావు, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ శుక్రొద్దీన్, పూదరి తిరుపతి, చామనపల్లి రమేశ్, కల్లెపల్లి పరశురాం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## గీర్వాణి విద్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో వైస్ ప్రిన్సిపాల్ అందుర్తి లత ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనవరి 26, 1950 లో మనకు రాజ్యాంగం అమలు లోకి వచ్చి మన భారతదేశం గణతంత్ర దేశంగా మారిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దీనికోసం ఎంతో కృషి చేశారని, అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందించిందని అన్నారు. రాజ్యాంగ విలువలను పాటిస్తూ, దేశాన్ని ముందుకు నడిపిద్దామని, నేటి బాలలే రేపటి పౌరులు కనుక దేశాభివృద్ధి కోసం పాటుపడదామని చెప్పారు. విద్యార్థులు భరతమాత, తెలుగు తల్లి, సుభాష్ చంద్రబోస్, జవాన్ల వేషధారణలతో, సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ మండలం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తిమ్మాపూర్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహాత్మా నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా పాలకవర్గ సభ్యులు అందరూ హాజరయ్యారు.ఎల్ ఎమ్ డి కాలనీ లో..మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వేదం. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**తిమ్మాపూర్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ):**
ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన విలువను పాటించాల్సిన అవసరం ప్రతిపౌరునిపై ఉందన్నారు. అప్పుడు ప్రజల్లో జాతీయ భావం పెంపొందుతుందని, తద్వారా దేశ సమగ్రత మరింత పటిష్టవంతమవుతుందన్నారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుసుదగోనిలక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్,తిమ్మాపూర్,మానకొండూర్,గన్నేరువరం,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి,ముస్కు ఉపేందర్ రెడ్డి, గోపగోని బస్వాగౌడ్, మానకొండూర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, బెజ్జంకి దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కరివేద సింగారెడ్డి, మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, ,పోలు రాము, రాములు యాదవ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,సిహెచ్ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మందల బక్కారెడ్డి, బండి మల్లేశం, మ్యాడ తిరుపతిరెడ్డి, నాగిశెట్టి రాజయ్య, ఎండీ ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, తాళ్లపల్లి నరేష్, మాశం రామకృష్ణ, బందెల మహేందర్, రేవెల్లి రాజలింగు, పిట్టల సత్తయ్య, మర్రి కొమురయ్య, అరుణ్, గట్టు తిరుపతి, పలకల మహేందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాసరెడ్డి, బైర సంతోష్, పులి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, గంగ తిరుపతి, చెట్టి రాజు, గాధం స్వామి, రావుల నర్సయ్య, రావుల నర్సయ్య,బొనగం శ్రీనివాస్, బోనగరి అర్జున్,పుర్మ నారాయణ రెడ్డి, కోరుకొప్పుల శ్రీనివాస్,బండిపెల్లి సత్యం, గంగుల అయిలయ్య,చింతలశ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్,విజయేందర్, తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జనగాం రాజయ్య,రమేష్, మహేశ్,షారుఖ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో వైభవంగా గణతంత్ర వేడుకలు

**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ,చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లేశం విచ్చేసి జెండా ఎగురవేసి పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్ లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమర యోధుల వేశాధారణాలతో ఆట పాటలతో అలరించారు. జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కరస్పాండంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ సాంబరాజు,ఇంచార్జి మేడి శంబయ్య, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



# రామకృష్ణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాక ర్యాలీ



**జగిత్యాల టౌన్, జనవరి26,(ప్రజాజ్యోతి):**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని రామకృష్ణ విద్యాసంస్థలైన రామకృష్ణ డిగ్రీ కళాశాల ,యన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల విద్యార్థులచే 550 మీటర్ల పొడవైన భారీ జాతీయ పతాకాన్ని సుమారు 1000 మంది విద్యార్థులతో జగిత్యాల పట్టణ పురవీధులలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అతి పొడవైన జాతీయ పతాక ఊరేగింపును పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించినారు. జగిత్యాల పట్టణంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని రామకృష్ణ విద్యాసంస్థలు నిర్వహించడం గర్వకారణమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ప్రజలలో దేశభక్తిని పెంచేందుకు తోడ్పడతాయని విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్,రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి,కస్తూరి మల్లికార్జున్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని , జనవరి 26(ప్రజా జ్యోతి):**రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె. అరుణశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర ప్రజలకు,సిబ్బందికి గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మున్సిపల్ సేవలు అందించడంలో గర పాలక సంస్థ సిబ్బంది బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సంధర్భంగా మెరుగైన సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:**స్థానిక ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి,మహంకాళి స్వామి,ముస్తఫా,పాతపెల్లి ఎల్లయ్య,గట్ల రమేష్,చెరుకు బుచ్చిరెడ్డి,ఉల్లంగుల రమేష్,కుడుదల శివ,గుంపుల తిరుపతి,నాయిని ఓదెలు యాదవ్,సమ్మెట స్వప్న,లావణ్య,చొప్పరి శ్రీనివాస్,కనుకుంట్ల అశోక్,అల్లి శంకర్,శరత్,యాకూబ్,పత్యం రాజు,తిప్పారపు శరత్,తిప్పారపు శ్రావణ్,మీసాల సతీష్,గుర్రం గోపి గౌడ్,వంశీ,మాలెం మధు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

## -దళిత సంఘాల నేతల డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), జనవరి26:**
ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలను రేప్ చేస్తే పుణ్యం వస్తుందంటూ మహిళలను కించపరుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్? ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వివిధ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్‌సింగ్ బరయ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని వారు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా స్త్రీలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేలా రాజ్యాంగంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక ఆర్టికల్స్‌ను అంబేద్కర్ పొందుపర్చారన్నారు. ఐతే కొంతమంది మూర్ఖులు రాజ్యంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతూ భారత రాజ్యంగం అమలుల్లోకి వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా, నేటికి ఎస్సీ, ఎస్టీ, బీసీల పై అగ్రనేతల దురహంకారం తగ్గటం లేదని వారు వాపోయారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని, అందులో భాగంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి అంబేద్కర్ పుస్తకం అందించి ఘన సన్మానించమన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ సోసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళ సంఘం నాయకురాలు ఎస్.రామలక్ష్మి, ఈ.భాగ్యలక్ష్మి, పీ.విజయ, ఎండీ నూర్య, శీర్ష తదితరలు పాల్గొన్నారు.



# మేడారం జాతరకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

**- పెద్దపల్లి మండలంలో పోలీసుల అవగాహన ప్రచారం**

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి ,26:** సమ్మక్క--సారక్క మేడారం జాతర నిమిత్తం గ్రామాలను విడిచి వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సూచించింది. జాతర సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారి ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలుగా మండలవ్యాప్తంగా అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, వేరే ఊరికి వెళ్లే వారు తమ విలువైన ఆభరణాలు, నగదును బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని లేదా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ప్రయాణానికి ముందు తమ వివరాలను సమీప పోలీస్ స్టేషన్?లో తెలియజేయాలని కోరారు. కాలనీల్లో అనుమానాస్పదంగా ఎవరు సంచరిస్తున్నా వెంటనే డయల్--100కు సమాచారం ఇవ్వాలని, లేక 8712659486, 8712656507 నంబర్లను సంప్రదించాలని పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పేర్కొన్నారు.

# ఆదరించండి ఆశీర్వదించండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

**సుల్తానాబాద్ మున్సిపల్ 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా తిప్పారపు దయాకర్ పోటీ**



**సుల్తానాబాద్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు నుంచి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థిగా తిప్పారపు దయాకర్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే 7వ వార్డు సమగ్ర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా తీసుకుని నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో నెలకొన్న మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరచడం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. అలాగే పేదలు, బలహీన వర్గాలు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు... ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను. ప్రజల సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తాను. 7వ వార్డును అభివృద్ధిలో ముందుండే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే నా సంకల్పం అని తిప్పారపు దయాకర్ స్పష్టం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి, ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని 7వ వార్డు ప్రజలను ఆయన హృదయపూర్వకంగా కోరారు.

## ఘనతంత్రదినోత్సవ,జెండాఎగురవేసిన, పటేల్ సంఘము,అధ్య క్షుడు, సార. శ్రీనివాస్



**వేములవాడ, జనవరి, 26:(ప్రజాజ్యోతి).** వేములవాడ, పట్టణం లో వేములవాడ నియోజకవర్గ పటేల్ సంఘము, అధ్యక్షులు, సారా. శ్రీనివాస్పటేల్, ఘనతంత్ర, దినోత్సవముసందర్భంగాజెండాఆవిష్కరించారు. అయనమాట్లాడు చు, అవర త్యాగాల ఫలితంగానిద్ధించినస్వాతంత్రాన్ని పరిపూర్ణంచేసి,జాతీయసమైక్యతనుసమగ్రతనుసంరక్షిస్తూ,సౌభ్రా తృత్వాన్ని,రాజ్యాంగం పెంపొందిస్తుంది, అన్నారు. భారతదేశ ప్రజలందరికీ77వగణతంత్రదినోత్సవశుభాకాంక్షలుతెలియజేసారు .ఇట్టి కార్యక్రమంలో సంఘకార్యవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు..

# డబల్ బెడ్ రూంల వద్ద అన్ని సదుపాయాలు పూర్తి చేస్తాం

**యూఐడీఎఫ్ నిధులతో రూ.1.3 కోట్ల పనులకు శంకుస్థాపన**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు**




**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జనవరి 26:** పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా డబల్ బెడ్ రూంల ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు అన్నారు. యూఐడీఎఫ్ (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్) నిధులతో కూనరం రోడ్డులోని డబల్ బెడ్ రూంల వద్ద రూ.1.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చందపల్లి డబల్ బెడ్ రూంలకు వెళ్లే రహదారి సహా ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాంపల్లి డబల్ బెడ్ రూంల వద్ద రూ.1.03 కోట్లతో ఇంటర్నల్ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. డబల్ బెడ్ రూంల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 3, 21, 36వ వార్డులకు చెందిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, నాయకులకు, మీడియా మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకుంట ప్రత్యేక గ్రామ సభకు హాజరైన ఎమ్మెల్యే



**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామ సభకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాలకవర్గం, గ్రామ ప్రజల సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతతంగా కొనసాగించాలని రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, గౌస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించి ఆమోదించారు. అనంతరం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో చొప్పదండి, రామడుగు ,గంగాధర మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. చొప్పదండి పట్టణ అభివృద్ధిలో భాగంగా 8 వార్డులలో 4 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమాలలో మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్లమెంట్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, దండు కొమరయ్య, దాడి సుధాకర్, తనకు సాయి, నవీన్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి26 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ జాతీయ జెండా ఎగర వేసి... జాతీయ గీతాన్ని ఆలపి స్తూ గౌరవ వందనం చేశారు. అనంతరం సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ నరెందర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిగౌరవ వందనం చేశారు, మరో వైపు క్యాంపు కార్యాలయాల్లో కూడ కమీషనర్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### వైద్య-విద్య రంగాల్లో పురోగతి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**కరీంనగర్, జనవరి 26( ప్రజాజ్యోతి):**
అభివృద్ధి -- సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు గౌరవవందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్నిఆలపించారు.అనంతరం అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్లు, గృహ జ్యోతి ద్వారా జీరో విద్యుత్ బిల్లులు అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రుణమాఫీ, రైతు భరోసా, బీమా వంటి పథకాలతో రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు, వైద్య--విద్య రంగాల్లో పురోగతి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు సొంత ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ ద్వారా భారీగా ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా చెల్లింపులు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, ఆరోగ్య మహిళ కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న విద్యా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు.జిల్లా అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ పట్టణం 26వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**వేములవాడ, జనవరి, 26:(ప్రజాజ్యోతి).**
వేములవాడ పట్టణంలోని 26వ వార్డులో భారతీయ జనతా పార్టీ



పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మీరాజం అమర్త ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమానికి 26వ వార్డుకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనివేడుకలనువిజయవంతం చేశారు. ఈసందర్భంగారాజన్నసిరిసిల్లజిల్లాబిజెపిమాజీఅధ్యక్షులుప్రతాప .రామకృష్ణ,పట్టణఅధ్యక్షులు,రాపల్లి.శ్రీధర్,ఎస్సీ.మోర్చా,అధ్యక్షులు,సం టి.మహేష్,సగ్గు.రాహుల్, నామాల.శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.

# రఘువీర్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , జనవరి 26:**
పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్?గా ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ శాసన సభ్యులు పుట్ట మధు, మాజీ రీజనల్ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మూల విజయ రెడ్డిలు రఘువీర్ సింగ్?కు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయానికి రఘువీర్



సింగ్ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలి

### మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్, జనవరి 26 (ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక వ్యవస్థ పటిష్టత కోసం



ప్రజాస్వామ్యవాదులంతా ఏకం కావాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడవెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పౌరులందరికీ మౌలిక వసతులు కల్పించి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై పాలకులు దృష్టి పెట్టాలన్నారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్?లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం లౌకికత, సమానత్వానికి ప్రతీక అని అన్నారు.దేశంలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు మద్దతుగా విధానాలు అమలవుతున్నాయని, రైతులు, కూలీలపై భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పంజాల శ్రీనివాస్, నగర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం కల్పించింది

### -ప్రతి ఒక్కరు హక్కులతో పాటు బాధ్యతలు కలిగి ఉండాలి

### -జగిత్యాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి

**జగిత్యాలప్రతినిధి,జనవరి26,ప్రజాజ్యోతి:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ న్యాయం అందించిందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుఎల్లాల రాజేందర్ రెడ్డి అన్నారు, జగిత్యాల ప్రెస్ క్లబ్ ( టి యు డబ్ల్యు జే ఐజేయు) లో జాతీయ జెండాను ఆవిష్కరించిన,సందర్భంగా సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు కర్తవ్యాలను నిర్వర్తించాలని ,1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఆ రోజు నుంచి ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని అన్నారు,ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, , అనుబంధ సంఘ సభ్యులు టీవీ సూర్యం, ఆదిల్ , సీనియర్ పాత్రికేయులు ముక్క వేణుగోపాల్, పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదర్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్,



కల్లెడ హరీష్ , సామ మహేష్, వాసం రఘు కుమార్, మహమ్మద్ సాబీర్ అలీ, కటుకూరు సంతోష్ కుమార్, దిండిగాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్ చింత నరేష్, కార్యవర్గ సభ్యులు తాండ్ర శంకర్ గౌడ్ మనోజ్ నరేష్ శ్రీకాంత్ జర్నలిస్టులు ప్రదీప్, జిల్లా సత్యం, లక్ష్మారెడ్డి, హనుమంత పటేల్ ప్రవీణ్ ఫజల్ సిరిసిల్ల రాజేందర్ శర్మ, మోసిక్, ఈక్రముద్దీన్, రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26( ప్రజాజ్యోతి):**స్థానిక నగరంలోని



పారమిత విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా వివిధ పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కవాతులు మరియు విద్యార్థులచే వేయబడిన పిరమిడ్లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్లుప్రసూన,వినోద్‌రావు,రాకేశ్‌రావు,అనూకర్‌రావు,వి.యు .యం.ప్రసాద్,హనుమంతరావు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘువీర్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , జనవరి 26:** పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్‌గా ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మంథని మాజీ శాసన సభ్యులు పుట్ట మధు, మాజీ రీజనల్ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మూల విజయ రెడ్డిలు రఘువీర్ సింగ్?కు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయానికి రఘువీర్ సింగ్ సమర్థంగా



పనిచేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కొడిమ్యాల మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప,వ్యవసాయ శాఖ



కార్యాలయంలో ఏ ఓ జ్యోతి,అటవీశాఖ కార్యాలయంలో డిఆర్వో ముషీర్,గ్రామ పంచాయతీల్లో సెక్రటరీలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి జనవరి 26 (ప్రజా జ్యోతి):** మేడిపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్ మువ్వన్నెల జెండా ఎగరవేశారు. భారత్ మాతాకీ జై భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ నిన్ను నన్ను కన్నతల్లి భరతమాత ఒక్కటే నువ్వు నేను బ్రతుకుతున్న భరతభూమి ఒక్కటే అని అన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించినటువంటి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎదలాపురం దయాకర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు,ప్రవీణ్ రావు, గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి, రఫీ, ప్రధాన కార్యదర్శి ప్రేమ్, సహాయ కార్యదర్శి రహీం, కోశాధికారి అశోక్, కార్యవర్గ సభ్యులు వజ్ర



లింగం, గంగనర్సయ్య, రమేష్, అనిల్, చిరంజీవి, ప్రకాష్, వేణు, సాయి మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిల్ దాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మేడిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు – ప్రాథమిక పాఠశాలకు 'యువ చైతన్య యూత్' ఆర్థిక సాయం



**బీర్ పూర్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బీర్?పూర్ గ్రామ యువత ఆదర్శంగా నిలిచారు. స్థానిక హైస్కూల్ ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో 'యువ చైతన్య యూత్' సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేపట్టాల్సిన అత్యవసర పనుల గురించి ప్రధానోపాధ్యాయులు సభ్యులకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన యువ చైతన్య యూత్ సభ్యులు, తమ వంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధి కోసం రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) నగదును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం మాకు సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తమవంతు సాయం అందించిన యువతను పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల రూరల్, జనవరి 26,(ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశ ముఖచిత్రం మార్చే విధంగా తెలంగాణ రాష్ట్రంఅభివృద్ధి చెందాలని కాంక్షించారు.
జెడ్పిహెచ్ఎస్ పొరండ్ల, మల్యాల, కె జి వి బి సారంగాపూర్ విద్యార్థుల నృత్య ప్రదర్శనను కలెక్టర్ అభినందించారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుంది భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం దేశ స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన ప్రతి ఒక్కరికి జోహార్లు అర్పిస్తున్నాను అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రసంగించారు.

# ముగిసిన రథ సప్తమి వేడుకలు

**జగిత్యాల టౌన్,జనవరి 26,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంము లోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న



శ్రీ సూర్య ధనవంతరి దేవాలయం లో రథ సప్తమి వేడుకలు సోమవారం తో ముగిసాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా మాఘ మాసం శుక్ల పక్షం అష్టమి ఉ.గం. 5.15 ని.లకు సుప్రభాత సేవ, ఉ.గం. 10 గంటల ఆరోగ్య హోమము తదుపరి దీక్షా మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్,తిరుపతి రాజశేఖర్, గంగాధర్,మల్లేశం లలిత అర్చకులు ప్రణయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎండపల్లి,జనవరి 26,(ప్రజా జ్యోతి),** మండలంలో 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను,అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎ. అనిల్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. అన్వేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,అలాగే మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కృపాకర్,అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్? లవ కుమార్,రాజారాంపల్లి వివేకానంద కూడలి వద్ద ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ లో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంఘ రమేష్,ఆదర్శ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,అలాగే ఎండపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ,వారి వారి కార్యాలయాల్లో,అలాగే మండల వ్యాప్తంగా,ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు,పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు,అలాగే గుల్లకోట గౌడ సంక్షేమ సంఘ భవనం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్,సభ్యులు గౌడ కుల సంక్షేమ సంఘ సభ్యుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో పలు కార్యాలయాల సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



# గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**జగిత్యాల టౌన్ , జనవరి 26,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గల్ఫ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు సముద్ర తిరుపతి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సముద్ర తిరుపతి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశానికి రాజ్యాంగ విలువలను గుర్తుచేసే పవిత్రమైన దినమని అన్నారు. ఐక్యత, సమానత్వం, సోదరభావం వంటి సూత్రాలతో ముందుకు సాగినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతాల్లో నివసిస్తున్న గంగపుత్ర కుటుంబాల సంక్షేమం కోసం సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో 23 వార్డ్ మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరుముళ్ళ పవన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరుముళ్ళ ఉమేందర్ జిల్లా యువజన అధ్యక్షులు బట్టు రాకేష్ కుల పెద్దమనిషి కట్లకుంట శంకర్ తెలంగాణ గంగపుత్ర ఐక్యత మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జిల్లా రమ్య, జగిత్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, కల్లెడ నరసింహారాజు, చిట్యాల నారాయణ, కల్లెడ అశోక్, ప్రణయ్, బింగి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కథలాపూర్, జనవరి 26 (ప్రజాజ్యోతి):**
మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పల్లెలన్నీ త్రివర్ణ పతాకాల రెపరెపలతో మెరిసిపోయాయి. వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేసి ప్రజలు గణతంత్ర వేడుకలను ఉత్సవాలుగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వినోద్, స్థానిక పోలీసు స్టేషన్లో స్థానిక సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్,ఐకెపిలో రాజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని మంచి మార్గంలో పయనించాలని హితవు పలికారు. ఏ.ఓ కార్యాలయంలో వ్యవసాయ అధికార యోగిత, మార్కెట్ కమిటీలో చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి , విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్కో ఏఈ దివాకర్ రావు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు ఎంపీడీఓ శంకర్, ఏ.పి.ఎం రాజయ్య, మండల పరిషత్ సిబ్బంది, మహిళ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కాగా విధుల్లో ఉత్తమ ప్రతిమ కనబరిచిన పలువురు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.




# ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో

**ప్రజా జ్యోతి సఫలీకృతం**

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు నిలవాలి**

**ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా జ్యోతి దిన పత్రిక కీలక పాత్ర పోషించాలి.**

**ప్రజలను చైతన్యపరిచే ప్రజా జ్యోతి దిన పత్రిక ద్వారా రావాలి**

**బీర్ పూర్ మండలంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్, ఏఓ.**





**బీర్ పూర్, జనవరి 26 (ప్రజా జ్యోతి):**
ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించడంలో ప్రజా జ్యోతి దినపత్రిక సఫలికృత మైందని బీర్ పూర్ మండల తాసిల్దార్ సుజాత అన్నారు. బీర్ పూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను తాసిల్దార్ సుజాత ఆవిష్కరించారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక ఉండాలని ప్రజా సమస్యల పరిష్కరించడంలో పత్రికలు ముందుండాలని అన్నారు. పత్రికల వల్లనే ప్రజలకు సమాచారం ఎప్పటికప్పుడు తెలుస్తుందని పత్రికల వల్లనే తెలియని విషయాలను కూడా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ అన్నారు. **ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన వ్యవసాయ అధికారి** :బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల వ్యవసాయ అధికారి తిరుపతి ఆవిష్కరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దినపత్రిక ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి చెడును ప్రచారం చేయకుండా మంచినీ ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం పత్రికల పైన ఉందని ఆయన అన్నారు మంచి సమాచారం అందిస్తూ ప్రజా జ్యోతి దినపత్రిక ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అలాగే నేటి యువత చెడు దారి పట్టకుండా పత్రికలు ప్రోత్సహిస్తూ చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పత్రికల పైన ఉందని అందులో భాగంగా ప్రజా జ్యోతి దినపత్రిక సమాజంలో జరుగుతున్న చెడును వెలిగితీస్తూ మంచి జరిగే విధంగా చూడాలని కోరారు. **ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మున్నూరు కాపు సభ్యులు, ప్రజా ప్రతినిధులు** :ప్రజాధారణలో ముందుకెళ్తున్న ప్రజా జ్యోతి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల నాయకులు మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, బీర్ పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, మున్నూరు కాపు సంఘ సభ్యులు అనతి కాలంలోనే ప్రజాధారణ పొందిన ప్రజా జ్యోతి దినపత్రిక పాఠకుల హృదయాలను గెలిచి ప్రజాధారణ పొందిందని నాయకులు అన్నారు. బీర్ పూర్ మండల కేంద్రంలో నాయకులు, మున్నూరు కాపు సభ్యుల ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ సహకారంతో వాటి పరిష్కారానికి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని యజమాన్యం నిక్కచ్చి వార్తలు అందిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. పత్రికా రంగంలో మంచి గుర్తింపు సాధించాలని ప్రజా జ్యోతి దినపత్రిక యజమానియానికి పాఠకులకు ఈ సందర్భంగా ఆర్థిక, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముందస్తు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపి ఫిబ్రవరి నెలలో జరుగుతున్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానము పలికారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్, శ్రీనివాస్, ఏఈవో వినోద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, టెంపుల్ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, ఉప సర్పంచ్ జితేందర్, కృష్ణారావు, ప్రజలు, మండల రిపోర్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



# తాటిపెల్లి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా



**జగిత్యాల రూరల్, జనవరి26,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనమగా నిర్వహించారు ఉదయం 7:30 గంటలకు ప్రభాతభేరీ తో మొదలై జెండా ఆవిష్కరణ,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల ఉపన్యాసాలు. విద్యార్థుల పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు బహుమతి ప్రదానం ఇలా పలురకాల కార్యక్రమాలతో ఆద్యంతం ఎంతో ఆనందంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి మరియు పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు విద్యాభిమానులు. ఇంచార్జి హెడ్ మాస్టర్ అబ్దుల్ లతీఫ్ మరియు ఉపాధ్యాయులు కె. చంద్రశేఖర్, సీ హ్. గంగారాం, కె. సవిత, జి. సునిత, ఎన్. శ్రీకాంత్, బి. దేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో పాత్రికేయులు భాగస్వాములు కావాలి

## ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షులు నల్లాల కుమార్

**ఎండపల్లి, జనవరి 26,(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో పాత్రికేయులు భాగస్వాములు కావాలి,అని ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షులు నల్లాల కుమార్,అన్నారు,మండలంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షుడు నల్లాల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ,ఆనాటి పోరాట యోధుల త్యాగ ఫలితంతో మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు.నేటి తరానికి వారి త్యాగాలను వివరించాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో పాత్రికేయులు భాగస్వామ్యులు కావాలని వారు కోరారు.అనంతరం అధ్యక్షులు నల్లాల కుమార్



ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పాత్రికేయులు బాలసాని శ్రావణ్ కుమార్ ,నాగ సముద్రాల శ్రీనివాస్ ,బొడ్డు రాజేశం,తొడేటి మల్లేశం,గుండ గంగయ్య,చిలుక సతీష్,బెత్తపు లక్ష్మీరాజం,ఉప్పు రమేష్ ,మహ్మద్ రియాజ్ హాజరయ్యారు.

# ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం

## -టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు

**జగిత్యాల టౌన్, జనవరి26,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణములో జిల్లా కార్యాలయంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం అని టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అన్నారు.77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న అన్నారు.ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యాంగా అవతరించిందని తెలిపారు.అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం అని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి



బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, నరేష్, శ్రీకాంత్, తాండ్ర శంకర్ గౌడ్, జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు వేణుగోపాల్, అంజయ్య, స్వామి, లక్ష్మారెడ్డి, ఆనంద్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసిన రాజేందర్ రెడ్డి

**జగిత్యాల టౌన్, జనవరి 26,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం లోని పురాణిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు సోమవారం క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగిత్యాల ప్రెస్ క్లబ్ టీ యు డబ్ల్యు జె (ఐజేయు) అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో ఉండే మంచి నడవడిక అలవర్చుకోవాలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగం పై దృష్టి కేంద్రీకరించి ఉపాధ్యాయుల సలహాలను పాటిస్తూ ముందుకెళ్లాలని అప్పుడే జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు అన్నారు. తల్లిదండ్రుల మాటలకు గౌరవిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత మార్కులు సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు . తర్వాత విద్యార్థులు




చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని ఆకర్షింప చేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, రామకృష్ణ,కృష్ణయ్య, రమణాచారి,మంజుల వాణి, విజయ లక్ష్మి అడ్వకేట్ రేవల్లె హరికృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి గాయాలు

**కోనరావుపేట: జనవరి.26(ప్రజా జ్యోతి):** తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి. మిడ్ మానేర్ నిర్వాసితుడు ముంపు గ్రామం చింతలటానా గ్రామానికి చెందిన బుర్ర నందయ్య గౌడ్ , రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా కనగర్తిలో తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. ముంపు గ్రామంలో ఇంటిని కోల్పోయి ఉపాధి లేక కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఉపాధి లేకపోవటం తో మండలంలోని కనగర్తి గ్రామంలో తాటిచెట్లను అద్దెకు తీసుకొని కల్లు గీస్తూ ఉపాధి పొందుతున్నాడు.

ఈ క్రమంలో నందయ్య సోమవారం ఉదయం రోజు మాదిరిగా కాటు చేస్తూ ఎత్తుకుండగా మోకు జారి కింద పడ్డాడు.గమనించిన తోటి కార్మికులు సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి కోరుట్ల జనవరి 26:** కోరుట్ల మండలంలో ని అర్బన్ కాలనీలో గల బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణలు సాంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పడాల నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, గుజేటి రాజేందర్ ,గిరిధర్ నీరజ ,లత శ్రీ ,మాధురి ,ప్రసన్న ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బుగ్గారం, జనవరి 26:** మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ విలువలను స్మరించుకున్నారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భువనేశ్వర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వ్యవసాయ అధికారుల కార్యాలయంలో వ్యవసాయ అధికారి అక్షిత, పోలీస్ స్టేషన్?లో ఎస్సై సతీష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి అక్బర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమంత్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేముల సుభాష్, కళ్యాణి విద్యాలయంలో కరస్పాండెంట్ ఎండీ అబ్దుల్ రహమాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.వివిధ చోట్ల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలైన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, నాయకులు తాడేపు లింగన్న, సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం

**ఎండపల్లి,జనవరి 26 (ప్రజా జ్యోతి):** ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జాబితాలో బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం మణిని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ వార్డు సభ్యులు చేనెల్ల వేణు ఆధ్వర్యంలో,మాల సంక్షేమ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు,కాగా బిఎస్ఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన పొన్నం మణి కి, గ్రామస్తులు అభిమానులు,మిత్రుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి, ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గౌరీ చంద్రమౌళి,మాల ప్రశాంత్, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.



# జిల్లా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**జగిత్యాల టౌన్, జనవరి 26,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్?లో 77వ ఘనతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పరేడ్ ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన కవాతు, ఏకతాటిపై నడక, జాతీయ భావనతో కూడిన విన్యాసాలు సభకు హాజరైన అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్,అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, రాజగౌడ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము విద్యార్థుల పరేడ్ ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ జిల్లా స్థాయి పరేడ్?తో పాటు రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్?కు మా పాఠశాల స్కౌట్స్ ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉంది విద్యతో పాటు క్రమశిక్షణ,దేశభక్తి భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ విజయాలకు కృషి చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షకులకు నా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చురుకైనభాగస్వామ్యం జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ ప్రతిష్టను మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

**బుగ్గారం జనవరి 26 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్?లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పరీక్షలో ప్రథమ స్థానం సాధించిన 10వ తరగతి విద్యార్థి రెడ్ల అశ్విత్?కు రూ. 2,000, ద్వితీయ స్థానం పొందిన 8వ తరగతి విద్యార్థి తునికి నీదిత్యకు రూ. 1,500, తృతీయ స్థానం సాధించిన 9వ తరగతి విద్యార్థిని జెల్ల కృష్ణవేణికి రూ. 1,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ బహుమతులను పిట్టల నర్సయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పిట్టల వెంకటేష్ స్పాన్సర్ చేయగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి సతీష్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించిన పిట్టల వెంకటేష్‌ను గ్రామ ప్రజలు, యువత తదితరులు అభినందించారు.



# తహశీల్దార్ వెంకట్ రెడ్డి కి ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలెక్టర్

**జమ్మికుంట, జనవరి26 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట తహశీల్దార్ వెంకట్ రెడ్డికి సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసాపత్రం అందజేశారు. తహశీల్దార్ విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించినట్లు ఆమె తెలిపారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, కలెక్టర్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మండల ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం పొందిన తహశీల్దార్ వెంకటరెడ్డిని తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



# గురువు సేవలను స్మరిస్తూ పూర్వ విద్యార్థుల బహుమతుల ప్రధానం

## కీర్తిశేషులు పుత్తూరు సాయినాథ్ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహా వ్యక్తి

**ముత్తారం జనవరి,26 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మచ్చుపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువు కీర్తిశేషులు ఉత్తూరు సాయినాథ్ విద్యార్థుల జీవితాల్లో వేసిన ముద్రను స్మరించుకున్నారు విద్యా క్రమశిక్షణ విలువలపై ఆయన చూపిన శ్రద్ధను గుర్తు చేస్తూ ఆయన జ్ఞాపకార్థంగా విద్యార్థులను ప్రోత్సహించేలా వారి శిష్యులు బక్కతట్ల కుమార్ యాదవ్ మచ్చుపేట ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన బక్కతట్ల కుమార్ యాదవ్ ను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు సత్కరించారు.



# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు లు అందజేత





**కొనరావుపేట: జనవరి. 26(ప్రజా జ్యోతి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నీ ప్రైమరీ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి నందగిరి సాయి గౌడ్ తన స్వంత డబ్బులతో 65 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని తెలిపారు ఈ పంపిణీ కార్యక్రమానికి గ్రామస్తులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహనికి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎంఈఓ కు సన్మానం

**కొనరావుపేట:జనవరి. 26(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎంఇఓ మురళి నాయక్ డాక్టరేట్ పొందిన సందర్భంగా సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ పాలకవర్గం శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏంఇఓ సేవలను కొనియాడుతూ విద్యారంగంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం అని డాక్టరేట్ సాధించటం గ్రామానికి గర్వకారణమని తెలిపారు డాక్టరేట్ సాధించిన ఎంఈవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం ఇచ్చిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు సభ్యులు పాల్గొన్నారు



# విద్యార్థులకు షూస్ అందజేత

**కోనరావుపేట: జనవరి. 26(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం కొలనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 94 మంది విద్యార్థులకు రూ. 25 వేల విలువ గల షూస్ ను మాజీ పాక్స్ చైర్మెన్ సంకినేని రామ్మోహన్ రావు, అందజేశారు. అలాగే ప్రైమరీ స్కూల్ విద్యార్థులందరికీ టై బెల్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి జిల్లా, స్టేట్ లో ఫస్ట్ తెచ్చుకొని ఊరికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌అరవింద్,ఉపసర్పంచ్‌బాబు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన ఊరు మన వారసత్వం

**-పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలిగ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి**

**ముత్తారం,జనవరి 26(ప్రజా జ్యోతి):** మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ప్రత్యేక గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలతో పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఊరు-మన వారసత్వం అనే అంశంపై గ్రామసభ ఏర్పాటుచేసి ప్రజలతో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారు మాట్లాడారు. మన ఊరి సంస్కృతి సాంప్రదాయాలు, పురాతన ఆలయాలు, కట్టడాలు,గ్రామం నుండి ప్రసిద్ధిగాంచిన వ్యక్తులు ప్రసిద్ధి కలలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి,మల్లన్న స్వామి పెద్దమ్మతల్లి,నాగులమ్మ దేవాలయాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి గ్రామస్తులకు సౌకర్యంగా ఉంచుట కొరకు శ్రమదానం వంటి కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాలను సంరక్షించుకుంటూ భావితరాలకు మన సాంప్రదాయాన్ని అందించాలని, అదేవిధంగా ఓడేడు గ్రామ వరప్రదాయని



అయిన మానేరు వాగు ద్వారా సాగునీరు, త్రాగునీరు అందిస్తున్నందున వాగులోని నీటిని వాగు పరిసరాలను కలుషితం చేయకూడదని పిలుపునిచ్చారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది పాల సారయ్య పద్మ, రాజ్ కుమార్ ఎలక్ట్రిషన్ దాస రవీందర్ కార్మికులను నూతన సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, కార్యదర్శి రాజేందర్, బిల్ కలెక్టర్ ప్రభాకర్ లు కలిసి పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు వివోఏ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముత్తారం జనవరి ,26 (ప్రజా జ్యోతి):** మండలంలోని ప్రభుత్వ కార్యాలయలలో, మరియు పాఠశాలల దగ్గర, అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నూతన సర్పంచులు వార్డు మెంబర్లు కలిసి 77వ. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్ఆర్ఓ మధుసూదన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో సురేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. అమరేందర్, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై రవికుమార్, సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల అధికారులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముందుగా మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26, 1950 లో మనకు రాజ్యాంగం అమలు లోకి వచ్చి మన భారతదేశం గణతంత్ర దేశంగా మారిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దీనికోసం ఎంతో కృషి చేశారని, అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందించిందని అన్నారు. రాజ్యాంగ



విలువలను పాటిస్తూ, దేశాన్ని ముందుకు నడిపిద్దామని, నేటి బాలలే రేపటి పౌరులు దేశాభివృద్ధి కోసం పాటుపడదామని తెలిపారు. విద్యార్థులు భరతమాత, తెలుగు తల్లి, సుభాష్ చంద్రబోస్, జవాన్ల వేషధారణలతో, సంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను అలరించారు. అనంతరం పాఠశాలల్లో ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమలలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదరగొట్టారు కప్పు గెలుచుకున్నారు

**-మామిడిపల్లిలో హోరాహోరీగా క్రీడా పోటీలు**

**-విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్, పాలకవర్గం**

**కోనరావుపేట:జనవరి.26(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. గ్రామ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడా జట్లుగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం క్రీడా కేరింతలతో మార్మోగింది. ప్రతి మ్యాచ్?లో యువకులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కబడ్డీ ఫైనల్?లో 7 టైగర్స్- రజక యూత్? జట్లు తలపడ్డాయి. నువ్వా.. నేనా అన్నట్టుగా సాగిన ఈ పోటీలో చివరి వరకూ ఉత్కంఠ నెలకొనగా, ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య 7 టైగర్స్ జట్టు విజేతగా నిలిచింది. రజక యూత్? రన్నరప్?గా నిలిచి ప్రశంసలు అందుకుంది. అదే విధంగా వాలీబాల్ పోటీల్లో రాజన్న యూత్ ప్రథమ స్థానం సాధించగా, వాలీ బ్రదర్స్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు సర్పంచ్? పన్నాల లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల్లో ఓటమిని తొలి మెట్టుగా భావించి ముందుకు సాగాలని యువకులకు సూచించారు. గ్రామంలో



క్రీడల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొడిమ్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య, మహిపాల్, రవీందర్, రజిత, శంకర్, స్వరూప, సంజీవ్, గీత, నర్సింగం, మార్కెట్ డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గంగాధర మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.**





**గంగాధర జనవరి 26:(ప్రజా జ్యోతి):**గంగాధర మండల వ్యాప్తంగాగణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబటి రజిత, పోలీసు స్టేషన్ లో ఎస్ఐ బి. వంశీ కృష్ణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి. రాము, వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# అంబేద్కర్ భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**- రాజ్యాంగ పరిరక్షణే నిజమైన దేశభక్తి**

**ఈదునూరి మల్లేష్**



**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి) , జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 33వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గణతంత్రం నిలిచింది రాజ్యాంగ పునాదులపైనేనని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే మూల సూత్రాలను ప్రతి పౌరుడు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశాన్ని ఐక్యతతో ముందుకు నడిపిస్తున్న మహాగ్రంథమని కొనియాడారు.గణతంత్ర దినోత్సవం కేవలం పండుగగా కాకుండా, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టుకునే దినంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. యువత దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాస సునిత, యూత్ నాయకులు జూలా అవినాష్, చిలుక రాజయ్య, జింక రాజయ్య, మంథని శ్రీకాంత్, నాగభూషణం, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

- గెలుపొందిన అలుగునూర్ టీంకు 30వేల నగదుతోపాటు ట్రోఫీ అందజేత



**చిగురుమామిడి:26,( ప్రజా జ్యోతి):** క్రీడా పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా భవిష్యత్తులో మరింత కృషి చేయాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గత 25రోజులుగా నిర్వహిస్తున్న ఓగులాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసేందుకు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,స్పాన్సర్ గడ్డం స్వామి రెడ్డి మౌనికలు హాజరై మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ లు ఎంతో ఉపయోగపడతాయని ఇంత పెద్ద టోర్నమెంట్ ఏర్పాటు చేసేందుకు సహకరించిన గడ్డం స్వామిరెడ్డిమౌనికలనుఅతిథులు అభినందించారు.చదువుతోపాటు క్రీడలను రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.చివరి ఫైనల్ మ్యాచ్ లో అలుగునూరు వర్సెస్ ఇందుర్తి టీములు హోరాహోరీగా తలపడగా అలుగునూర్ టీం మొదటి బహుమతిగా ఘనవిజయం సాధించిందని నిర్వాకులు తెలిపారు.అలుగునూర్ టీం కు మొదటి బహుమతిగా 30వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీ,ద్వితీయ బహుమతి ఇందుర్తి టీంకు 15వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు.క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు టోర్నమెంట్ నిర్వహించిన గడ్డం స్వామి రెడ్డికీ అతిథులు,క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పరుశురాములు,కుదుపుద్దిన్,ఉప సర్పంచ్ శంకరి స్వరూప,వార్డుసభ్యులుఎంద్రానారాయణ,జెల్ల అజయ్,ఓగులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్,లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి,కోహెడ సాయికృష్ణ హాస్పిటల్ ప్రతినిధి కనగండ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం,సుంకర శ్రీనివాస్,గంగిపెల్లి సురేష్,తిరుపతి రెడ్డి, ఒదయ్యు,నిర్వాకులు ఇల్లందుల రాధా కిషన్,జెల్ల హరీష్,బద్దం ప్రవీణ్ రెడ్డి,కవ్వంపల్లి రమణ,నవీన్,తాటిపల్లి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ప్రదర్శనల్లో మెరిసిన చిన్నారులు

- ప్రత్యేకంగా అభినందించిన కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందడి వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనలు చేసిన చిన్నారులను కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు.సోమవారం జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ఆటపాటలు, నృత్యాలు, దేశభక్తి గేయాల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల కోసం కృషి చేసిన ప్రతి విద్యార్థిని అభినందిస్తూ, ఇలాంటి సాంస్కృతిక వేదికలు పిల్లల్లో దేశభక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సాంస్కృతిక సారధి కళాకారులు పాడిన దేశభక్తి గేయాలు వీక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు జిల్లా అధికారులతో కలిసి బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కొనరావుపేట: జనవరి.26(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జాతీయ జెండా ఎగరవేశారు ఇందులో వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు మల్లారెడ్డి , వాల్యానాయక్ ,శ్రీనివాస రెడ్డి, నాగరాజు,అజీమ్ ,రాజు, సర్పంచ్ సింగం శ్రీహరి ,ఉపసర్పంచ్ లంబరాజు, తదితరులు పాల్గొన్నారు

# నర్రాశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

- విద్యార్థుల్లో రాజ్యాంగ స్పృహ పెంపొందించాల్సిన అవసరం

హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ శ్రీనివాస్



**ఎన్టి పి సి, (ప్రజా జ్యోతి)జనవరి 26 :** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన స్మృతిగా జరుపుకునే గణతంత్ర దినోత్సవం దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ డి. శ్రీనివాస్ అన్నారు. ఎన్టిపిసి నర్రశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగగా కాకుండా రాజ్యాంగ విలువలను గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. బాల్యదశ నుంచే దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందిస్తేనే బలమైన భారతదేశం రూపుదిద్దుకుంటుందని అన్నారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగరాజు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరిస్తూ విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం ద్వారా విద్యారంగానికి విశేష సేవలు అందిస్తున్న ఉపాధ్యాయురాలు ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రీ--ప్రైమరీ విద్యార్థులకు అంకితభావంతో సేవలందిస్తున్న దీపికను కూడా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ ప్రమీల, ప్రీ--ప్రైమరీ టీచర్ దీపిక, రాజేశ్వరి, రాజేశం, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సరిత, డివిజన్ యూత్ అధ్యక్షులు ఈదునూరి శ్రీకాంత్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారికి జిల్లా కలెక్టర్ చే ప్రశంసా పత్రం

**ఎల్లారెడ్డిపేట జనవరి 26( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గాల్పెల్లి కృష్ణ హరికి ప్రభుత్వ పాలన పరంగా విశేషంగా కృషి చేసినందుకు ఉత్తమ మండల విద్యాధికారిగా ప్రశంస పత్రాన్ని 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతుల మీదుగా అందుకున్నారు .అదేవిధంగా ఎల్లారెడ్డిపేట పోలీస్స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బాబయ్య కు ఎస్పీ కలెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు వీరిని పలువురు అభినందించారు.



## కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కట్టారంపూర్?లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్?లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.చిన్నారులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకోగా, ప్రీ-ప్రైమరీ విద్యార్థుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువల పెంపుదలే పాఠశాల లక్ష్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ గున్నాల అర్చన రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించగా, వైస్ ప్రిన్సిపాల్ పెద్ది సందీప్ విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని



ఆకాంక్షించారు..

## తిమ్మాపూర్ గౌడ సంఘంలో లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### హాజరైన సర్పంచి ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు

**ఎల్లారెడ్డిపేట జనవరి 26( ప్రజా జ్యోతి ) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం భవనములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాలను తెలిపారు జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందరు సుభాష్ ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్, మాజీ సర్పంచ్ కొండ నారాయణ మాజీ ఉపసర్పంచ్ బుర్ర ఉపేందర్ గౌడ్ వార్డ్ మెంబర్ ప్రశాంత్ మాజీ వార్డ్ మెంబర్ పల్లె శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షుడు కొండ పరశురామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్ , అంజాగౌడ్, కిషన్ గౌడ్ , పల్లె సుభాష్ గౌడ్, కొండ రమేష్



సాయ గౌడ్ దేవా గౌడ్ టంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు .

## రాజన్నపేట వాసి ఢిల్లీలో దరువు ముక్క పూర్ణచందర్ డప్పు కళాకారుడు

**ఎల్లారెడ్డిపేట జనవరి 26( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామానికి చెందిన ముక్క పూర్యచందరు గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట ముందు దరువు డప్పు మోగించి అందర్నీ ఆకట్టుకున్నాడు .నరేంద్ర మోడీ ఎర్రకోట వద్ద



జాతీయ జెండా ఎగరవేగా అక్కడ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తెలంగాణ నుండి అందె భాస్కర ఆధ్వర్యంలో డప్పు కళాకారుడుగా ఢిల్లీకి వెళ్లిన వారిలో రాజన్నపేట గ్రామానికి చెందిన ముక్క పూర్ణచందర్ ఉండడం అభినందనీయమని స్థానికులు అతన్ని అభినందించారు.

## కుల,మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

### -అసమానతలు లేని భారత నిర్మాణమే లక్ష్యం- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హసన్‌పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** దేశంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న శక్తులకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, అసమానతలు లేని నవ భారతాన్ని నిర్మించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాల్లోనే అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హనుమకొండ జిల్లా హసన్?పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ హనుమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్, చుంచు నరేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అనేక ప్రాంతాల్లో బాబాసాహెబ్ చిత్రపటాన్ని జెండా గద్దెల వద్ద ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి మధ్య తేడా తెలియని పరిస్థితులు కొనసాగడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని బోధిస్తుంటే పాలకులు మాత్రం కుల, మత విభేదాలను రెచ్చగొట్టి జాతి ఐక్యతకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ



స్ఫూర్తిని పాలకులకు, ప్రజలకు, విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు.పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వాలు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత అంబేద్కర్ వాది, హసన్?పర్తి సహకార సంఘం మాజీ డైరెక్టర్ చుంచు విజేందర్, నాయకులు సందేల స్వామి, సిహెచ్ రవి, ఎలియా, ప్రభాకర్, మల్లయ్య, రాజయ్య, కుమార్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొనరావుపేట: జనవరి.26(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కొనరావుపేటలో తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ వరలక్ష్మి ,మండల పరిషత్ లో ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ





కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ,పోలీస్ స్టేషన్లో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి పిహెచ్సిలో డా: వేణుమాధవ్ జెండాను ఎగురవేశారు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మొట్టమొదటిసారిగా జెండాను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి

## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### మండల గౌడ సంఘం అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను సోమవారం మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఎల్కతుర్తి కల్లుగీత కార్మిక సంఘ మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మండల గౌడ సంఘ నాయకులు కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలు తక్షణమే చెల్లించి, గీత వృత్తికి ఆధునీకరణత చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు గొడిశాల రాజేష్ గౌడ్, క్యాషియర్ శ్రీపతి సదానందం, గౌడ సంఘం డైరెక్టర్ గొడిశాల సుమన్ గౌడ్, కందాల మొగిలి, విక్రమ్ గౌడ్, జనగాని సురేష్, జనగాని రాజు, జనగాని ప్రవీణ్, శ్రీపతి బిక్షపతి, గోడిశాల సమ్మయ్య(బక్కు) కొత్తకొండ కుమారస్వామి, విజయ్, రాజ్ కుమార్ చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐ ఆఫీసులో 77వ గణతంత్ర వేడుకలు

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సీఐ ఆఫీసులో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సోమవారం మనం ఎంతో గర్వంగా గౌరవంగా జరుపుకుంటున్న 77 వ గణతంత్ర జెండా ఆవిష్కరణ కార్యక్రమం మన దేశ స్వతంత్రానికి రాజ్యాంగ విలువలకు ప్రత్యేక పథకం మనకు త్యాగం ధైర్యం కర్తవ్య నిబంధన గుర్తుచేస్తుంది దేశ స్వతంత్ర కోసం ఎందరో మహానుభావులు తన ప్రాణాలను అర్పించారు వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాము వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మన ముఖ్యంగా పోలీస్ విభాగానికి అది మరింత గొప్ప బాధ్యత పోలీస్ అనేది కేవలం చట్టం అమలు చేసే శాఖ మాత్రమే కాదు ప్రజల రక్షణే మా ధ్యేయం న్యాయమే మా లక్ష్యం సేవే మా స్వభావం ప్రజలలో నమ్మకం పెంపొందిస్తూ చట్ట పరిరక్షణ నిష్పక్షపాతంగా నిజాయితీగా పని చేయాల్సిన బాధ్యత మాపై ఉంది సమాజంలో శాంతిభద్రతలు మన సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు వారి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నారు మనకు ఒక సంకల్పాన్ని గుర్తుచేస్తుంది మన వీధుల్లో మరింత నిబద్ధతతో ప్రజలకు మరింత దగ్గరగా దేశానికి గర్వకారణంగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులు మరియు నా ప్రియమైన పోలీస్ కుటుంబ సభ్యులారా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు మన దేశంలో ఎప్పుడు శాంతియుతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటూ జై హింద్ జై భారత్.